పుల్లగూర శేషయ్యగారి

ఆధ్వర్యమున

శ్రీ

శారదా రాయలసీమ ఫిలిమ్స్

లిమిటెడ్ - కడప

వారి - తెలుగు టాకీ

# జలంధర

కవులు :

వారణాసి సీతారామశాస్త్రి

చిత్రపు హనుమంతరావు




Ravi Printers, 156, Broadway, Madras.

Simhachalam



S. P.

# పాత్రధారులు

Selling price

| | |
|---|---|
| సి. ఏస్. ఆర్ | కమాల్ |
| కంచి నరసింహారావు | ఖాదర్ |
| కుందా పిచ్చయ్య | రాజు |
| బి. వి ఆంజనేయులు | యశోద |
| యాలం గంగయ్య | లలిత |
| జె. వి. సుబ్బారావు | రమా దేవి |
| టి. శేషయ్య | సంపూర్ణ |
| బి. నరసింహారెడ్డి | సూర్యకుమారి |
| పి. రామయ్య | లక్ష్మీనరసమ్మ |
| ఆర్. వి. శ్రీరాములు | సీత |
| యం. యస్. రామచంద్రరావు | చిట్టి |
| కె. రామమూర్తి | శ్రీరంజని |
| సోమేశ్వర రావు | శేషారత్నం |
| సూరి | రాజకుమారి |
| సత్యం | వెంకమ్మ |
| ప్రతాప్ | వెంకాయమ్మ |
| షంపాపతి | శకుంతల |
| కోటి | |

# కథా సంగ్రహము

పురూరవుడు, భారత షట్చక్రవర్తులలో నొకడు. భూతదయాళువు. అహింసా తత్పరుడు. ప్రజాశ్రేయమే తన శ్రేయముగ నెంచెడివాడు. మహా త్యాగి. ఆత్మవిజ్ఞాన సంపన్నుడు. ఆతని పాలనలో ప్రజలందరు సంతుష్ట జీవనమును గడుపుచుండిరి.

పురూరవుని ధర్మపత్ని, రాణీ జయప్రద. అగ్ని శిఖవంటి మహా పతివ్రత. భర్తతోడిదే లోకమని సంభావించెడి యిల్లాలు.

ఆ రాజదంపతు లిరువురికి మణిశేఖర, రత్నశేఖరు లను నిరువురు పుత్రులుండిరి. ఆ రాజకుటుంబము సుఖముగ జీవయాత్రను గడుపుచుండిరి. కాని వారికి దుర్దినములు ప్రాప్తించినవి.

అర్ధరాత్రి సమయము. హఠాత్తుగ శత్రుసైన్యము, సముద్ర తరంగములవలె కోటను ముట్టడించి, కోలాహల మొనర్చినవి. దారా పుత్రాదులతో నంతఃపురమున గాఢ నిద్రలో మునిగిన పురూరవుడు తటాలున మేల్కాంచెను. శత్రుసైన్య కోలాహలము కర్ణపుటముల బ్రద్దలు చేయుచుండెను. అది విన్నంతనే సహజ ధీరోదాత్తుడగు పురూరవుని క్షత్రియ వీర రక్తము పొంగినది. తటాలున లేచి, చివాలున యొరనుండి కరవాలమును పెరకి, శత్రు సైన్యముపైకి లంఘింప నుంకించెను. కాని, రాణీ జయప్రద తన భర్తను వారించినది. ప్రజాక్షయమున కాకరమగు రణమును వలదనినది. అమాత్యుడును అట్లే హిత వొసంగెను. పురూరవుడు యుద్ధమువలని గలుగు అనవసర రక్తపాతమును గూర్చి తలపోసెను. వెంటనే యుద్ధమును

వాని యా యర్ధరాత్రి సమయమున దారా పుత్రులతో రహస్యమార్గమున కోటను వీడి, యరణ్యముల కేగెను.

పురూరవుడు, భార్యా పుత్రులతో, నడికానల పలు నిడుమల పడుచు, తుట్ట తుద కొక కూలీల గుంపును కలిసికొనెను. రాజ కుటుంబము యొక్క దీనస్థితిని గాంచినంతనే, యా కూలీలు వీరిపై జాలిగొని తమలో వారిని జేర్చుకొనిరి. పురూరవుడా కూలీలలో కూలివాడై కూలిపని జేయుచు మట్టి తట్టలను మోయుచుండెను. కుటుంబ పోషణార్థమై, నవరత్న ఖచిత కిరీటధారియైన తన భర్త, కూలివాడై మట్టి తట్టలను మోయుట గాంచి, జయప్రద విచారమున మునిగిపోయెను. అట్లు పురూరవుడు, భార్యా పుత్రులతో, కూలివాడై, యొక పూరిగుడిసెలో కాపురము జేయుచుండెను. తోడి కూలీలకు విద్యా ప్రబోధము కల్గించుచుండెను. కూలీలు అతని యెడల మిగుల ప్రేమాదరముల గల్గియుండిరి. కాని, పెట్టుబడిదారుల దురాగ్రహమునకు లోనై, పురూరవుడు, కూలిపనినుండిగూడ తొలగింపబడెను.

ఆ నగరముననే, ధనికుడైన నవకోటి నారాయణశెట్టి యనెడి యొక వణిక్పుంగవు డుండెను. అతడొక గొప్ప నేత పరిశ్రమాలయమునకు యజమాని. ఒకదినమున, జయప్రద, చెరువునుండి నీరము దెచ్చుచుండగా, యాపె రూపలావణ్యాదులను గాంచి, నారాయణచెట్టి మోహాంధకారమున బడి, యెట్లయినను ఆమెను పొందవలయునని సంకల్పించుకొనెను.

పని పాటులు లేక, నిత్యజీవనముగూడా గడుపుట దుర్భరమైన దుస్థితిలో నుండెడి పురూరవుని, నారాయణశెట్టి తన కర్మాగారమున నొక యుద్యోగిగ నియమించెను. జయప్రదయు, శెట్టి, కర్మాగారమున రాట్నముపైన నూలు వడుకు పనికి నియమితురాలాయెను. కామాతురుడైన నారాయణశెట్టి, జయప్రదను పొందు నుపాయమును గూర్చి, జిత్తుల

కామాతురుడైన తన గుమాస్తా ఆనందునితో నాలోచింప సాగెను. నాడు మాసవేతనములు నిచ్చెడి దినము. ఆ మరునాడు వారి పుత్రుని జన్మదినము. ఎంతటి కష్టస్థితియందున్నను, పుత్రుని జన్మదినోత్సవము జరుపుటకై యా దంపతులు సంకల్పించుకొనిరి. కాని చేత నొక కాసైనను లేదు. తమ వేతనములకై నారాయణశెట్టిని యడుగబోవ, శెట్టి యూర లేడనియు, వారల వేతనములను అతడు తన భార్య చేతికిచ్చి పోయెననియు, జయప్రదను పంపి శెట్టి భార్యవద్ద వేతనమును గైకొనవచ్చుననియు శెట్టి గుమాస్తా చెప్పెను. ఒంటరిగ, జయప్రద, శెట్టి యింటికి పోవుటకు సంకోచించెను. కాని, భర్త ధైర్యము పలుకుటచే నామె శెట్టియింటి కేగెను.

ఒంటరిగ, జయప్రద, తన యింటికి వచ్చుట గాంచి, కామాతురుడైన నారాయణచెట్టి, ఆమెయెదుట బడి, తన దురుద్దేశమును ఆమె కెరింగించెను. అది విన్నంతనే యా పతివ్రత కటకట పడినది. అట్టి చెడుతలంపు వలదని యనేక విధముల వారించినది; ప్రార్థించినది. గద్దించినది. కాని, కామాతురుడైన శెట్టి కామె హితోక్తులు వినబడలేదు. ఎట్టకేలకు ఆమెను బలాత్కరింప బోయెను. అంత నామె యొక గదిలోనికి పోయి, తలుపులను బంధించుకొనినది. సరస్వతీ దేవిని ప్రార్థించి, చెంగటనే యుండిన యొక పెట్టెలో దూరినది. ఆ పెట్టె మూసికొని పోయినది. ఆ పెట్టెను తెరచుటకై నారాయణచెట్టి అనేక విధముల యత్నించెను. కాని లాభము లేక పోయెను. అఖరికి ఆ పెట్టెను బ్రద్దలుకొట్ట బ్రయత్నించెను. అదియు, నిష్ఫల మాయెను. అంతలో ఆ గందరగోళములో అచ్చటనే యొకచోట గల దీపము దొర్లి, ఆ భవనమునకు నిప్పంటుకొనినది.

వేతనమును గొని వచ్చుటకై శెట్టియింటికి వెడలిన భార్య చాల కాలమైనను మరలి రాకుండుటచే ఆమెను వెదకుచు పురూరవుడు శెట్టి యింటికి వెడలెను. ఆ శెట్టి భవనము అగ్నిజ్వాలలలో దగ్ధమగుచుండెను. శెట్టి రోదించుచుండెను. పురూరవుడు తన భార్యనుగూర్చి యడుగగా

అచ్చటివారు ఆమెయు ఆమంటలో దగ్ధమై యుండునని తెలిపిరి. పిడుగువంటి ఆ వార్తను వినగనే ఆతడు దుఃఖోన్మాదముచే పెట్టుచునను జయప్రదయొక్క జాడ నరయవలయునని ఆ మంటలో నురుకుటకు ప్రయత్నింప వచ్చుటి ప్రజ లతనిని వారించిరి.

మితిలేని దుఃఖభారముచే, పురూరవుడు గృహోన్ముఖుడాయెను. తండ్రిని చూడగనే బిడ్డ లిరువురు "నాన్నా, అమ్మ ఏది? అమ్మ ఏది" అని ఆతురతతో ప్రశ్నించిరి. ఆ సమయమున అతనియొక్క నిగ్రహశక్తి సడలి దుఃఖమొక్కపరి పై కుబికి పసిపిల్లవానివలె తనబిడ్డలను గాంచి భోరున దుఃఖించెను. తండ్రి దుఃఖమును చూచి బిడ్డలు వెక్కి వెక్కి ఏడ్వసాగిరి.

పిమ్మట పురూరవుడు తన బిడ్డలను వెంట నిడుకొని మరియొక గ్రామమునకు ప్రయాణమాయెను. మార్గమధ్యమున ఒక నది అడ్డమయ్యెను. అతడానదిని దాటుటకై ఒక బాలుని ఒడ్డున నుంచి మరియొక బాలుని గొంపోయి ఆవలి యొడ్డున చేర్చి మరల నదిలో దిగి తిరిగి వచ్చునంతలో శని ప్రభావముచే నది పొంగి ఆ వెల్లువలో నతడు కొట్టుకొని పోయెను. అట్లు తమ తండ్రి నీటిలో కొట్టుకొని పోవుచుండగా నది కిరువైపుల నుండిన యా బిడ్డలు "నాన్నా! నాన్నా!" అని రోదించుచుండిరి.

ఆ మార్గముననే భూదేవి అను గొల్ల పడుచు పెరుగు గంపను తలపై నిడికొని పోవుచు ఏడ్చుచున్న ఆ బిడ్డల నిరువురిని గాంచి, జాలి గొని, వారికి తగిన పరిచర్యల చేసి, వారల నిరువురిని తన యింటికి గొంపోయి తన కన్న పుత్రుల మాదిరిగా పెంచుచుండెను.

పురూరవుడు నది వెల్లువలో కొట్టుకొనిపోయి ఒక యొడ్డున పడెను. ఆ మార్గమున పోవుచుండెడి కొంతమంది గొల్లవాండ్రు స్మృతి విహీనుడై పడియున్న ఆతనికి తగిన పరిచర్యలచేసి తమవెంట గొంపోయిరి. పురూర

వుడు తనబిడ్డల గతి తలంచుకొని ఉన్మాదముచే పిచ్చి పిచ్చి కేకలను వేయ సాగెను.

అట్లు కొంతకాలము గడిచెను. పురూరవుడు ఆ గొల్లలతో కాలయాపన జేయుచు, వారిలో చాలా కాలము ప్రబలియుండిన జంతుబలులను అపుచేసి వారికి అహింసాతత్వమును బోధించుచు కాలక్షేపము చేయుచుండెను. అట్లుండ ఒకనాటిరాత్రి ఎల్లరు నిదిరించుచుండగా శని దొంగవేషమున ఆ నగరరాజ కన్యయొక్క ఆభరణములను కొన్నింటిని దొంగిలించి గాఢనిద్రలో నున్న పురూరవుని చెంత వాటిని పడవైచి అంతర్ధాన మయ్యెను. రాజభటులు దొంగను తగుముకొని వచ్చుచు, నా యాభరణములు పురూరవుని చెంగట పడియుండుట గాంచి అతడే దొంగయని భావించి, అతనిని బంధించి రాజాస్థానమునకు గొంపోయిరి. అతడా రాజాగ్రహమునకు గురియై తలవరులచే తన ఎడమకాలిని కుడిచేతిని నరికి వేయబడెను.

అట్లు అంగ విహీనుడై, అరణ్యమధ్యమున రోదించుచుండెడి పురూరవుని ఆ మార్గముననే ఒక బండిలో పోవుచుండెడి సంపన్నుడను నొక గృహస్థుడు గాంచి జాలిగొని స్వగృహమునకు గొంపోయెను.

పురూరవుడు సంపన్నుని గృహములోనుండి తన గానకళా ప్రావీణ్యముచే అతని సంతోష పరచుచు కాలము గడుపుచుండెను.

ఆ నగరము నేలు రాజునకు ఇందిర యను ఒక పుత్రిక గలదు. ఆ రాజకుమారి మిగుల సౌందర్యవతి. సంగీత సాహిత్య ప్రావీణ్యము గలయది. సుగుణఖని. ఆమె ఒకనాటి రేయి, నిదిరించుచుండ నొక స్వప్నమును గాంచెను. ఆ స్వప్నమునం దొక యువకు డామెను తన గానమాధుర్యముచే వివశను చేసి ఆమెతో క్రీడా వినోదముల నెరపునట్లు గాంచెను.

రాకుమారి ఇందిర ఆ స్వప్నగత పురుషునే తన వరునిగా నిశ్చయించుకొని ఆ విషయమును నెచ్చెలి రేఖతో చెప్పెను. ఆ స్వప్న పురుషునియొక్క గానము ఇందిరకును ఆమె నెచ్చెలికిని ఎల్లప్పుడు వినిపించుచునే యుండెను. నెచ్చెలి రేఖ ఆ గానము వినవచ్చు మార్గముననే పోయి ఆ స్వప్నగత పురుషుని గాంచి మరలివచ్చి ఇందిరతో ఆ పురుషుడు అంగవిహీనుడనియు గర్భ దరిద్రుడనియు చెప్పెను. ఆ మాటలు వినియు ఇందిర అతడెట్టివా డైనను అతడే తన హృదయాధినాథుడని వెల్లడించెను.

జననీ జనకులు ఇందిరకు స్వయంవరము నేర్పాటు చేసిరి. ఆ స్వయంవరమునకు నానా దేశ రాజన్యులు విచ్చేసిరి. సంపన్నుని ప్రోద్బలముచే అతనితోపాటు అంగవిహీనుడైన పురూరవుడు అచ్చటికి అరుదెంచెను. ఆ స్వయంవర సందర్భమున రాకుమారి తాను వరించిన స్వప్నగత పురుషుడు కానమిచే, సరస్వతీ దేవిని ప్రార్థింప, నాదేవి వరకటాక్షముచే రాకుమారి చేతులోని పుష్పహారము పురూరవుని మెడలో పడెను. అది గాంచినంతనే రాజున కెక్కుడలేని క్రోధమావేశించి తన పుత్రికను ఇంట నుండి వెడలిపొమ్మనెను. రాకుమారి సంతోషముతో పురూరవుని వెంట అరణ్యముల కేగెను.

పురూరవుడు విధివిధాన వైపరీత్యమునకు ఆశ్చర్య విషాదముల గొనెను. అంగవిహీనుడు భిక్షుకుడునైన తనను వరించి భువనమోహన మూర్తి యగు ఇందిర తనతోపాటు అరణ్యములకు వచ్చుటగాంచి ఎంతయు చింతించెను. ఇందిర అతనికి భక్తి వినయములతో శుశ్రూషల గావింపదొడంగెను. ఆమె సపర్యలన్నిటిని గాంచినంతనే పురూరవునికి తమ ధర్మపత్ని జయప్రద స్మృతిపథమునకు వచ్చి, ఇందిరతో, తాను వివాహితుడననియు, కాల వైపరీత్యముచే తన దారాపుత్రాదులను గోల్పోయితిననియు చెప్పెను. ఆ మాటలన్నవిని ఇందిర ద్విగుణీకృతమగు భక్తితో తానుకూడ నతనితోపాటు అతని భార్యా బిడ్డలను వెదకుటకై బయలుదేరెదనని ప్రత్యుత్తరమిచ్చెను.

ఆమె నిష్కళంక ప్రేమహృదయమును గాంచి పురూరవుడు అమితానంద ము నొందెను.

కొన్ని సంవత్సరములు గడిచినవి. ఆస్థానసిద్ధాంతి భూదేవి గృహమున రాకుమారులను గుర్తించి అచ్చటనే వారలతో కాలము గడుపుచుండెను. ఒకరోజున ఆ రాజపుత్రుల ప్రోద్బలముచే సిద్ధాంతి పురూరవుని వెదకుటకై వారలతోసహా బయలు వెడలెను.

నవకోటి నారాయణశెట్టి జయప్రద యుండిన పెట్టెను బద్దలుకొట్టుటకై ఎన్నో విధముల ప్రయత్నించి విఫలుడయ్యెను. కాని ఆ పెట్టెను మాత్రము వదలలేదు. ఒకనాడు ఇతర వర్తకులతో పాటు నారాయణశెట్టియు వ్యాపారార్థమై కొన్ని సామానులను తనబండిలో ఎక్కించుకొని పోవుచుండెను. ఆ బండిలో నా పెట్టెగూడ గలదు. అట్లా వర్తకులబండ్లు బారులు దీరి సాగిపోవుచుండగా నంతలో నాకసమున కారు మేఘములు అలముకొనినవి. తీవ్రమైన గాలి రేగినది. నలుదిక్కుల దట్టముగ చీకటి క్రమ్మినది. కొలది సేపటిలో భయంకరమైన తుపాను చెలరేగినది. ఆ తుపానుగాలికి చిక్కి ఆ వర్తకులబండ్లు దొర్లి క్రిందపడినవి. నారాయణశెట్టి బండిలోనుండి ఆ పెట్టెక్రింద పడి ఎచ్చటకో కొట్టుకొని పోయినది.

బిడ్డల నన్వేషించుచు బయలుదేరిన ఇందిరా పురూరవులు తుపానులో చిక్కి ఒకరినొకరు ఎడబాసిరి. తండ్రిజాడ నరయుటకై సిద్ధాంతితో బయలుదేరిన రాకుమారు లిరువురు తుపానులో జిక్కువడిరి. పురూరవుడు ఇందిరనుండి వేరై తుపానులో కొట్టుకొనిపోయి కడకొక బురదగుంటలో కూరుకొనిపోయెను. అప్పటి అతని భంగపాటును చూచి అతని వెనుక నుండి శని వికటాట్టహాసమొనర్చెను. అహాసమును విన్నంతనే పురూరవుని చిత్తము సంక్షుభితమయ్యెను. సహజశాంతచిత్తుడైన అతని ఆత్మలో ప్రళయ క్రోధావేశసముద్రము ఘూర్ణిల్లినది. అట్టి పురూరవుని ఆత్మశక్తి విజృంభణ

మొక బడబాగ్ని రూపమును దాల్చినది. ఆ స్వరూపమును గాంచినంతనే ఆకసమునందున్న శని భీతిల్లి తన మాయాస్వరూపమును వీడి పురూరవునికి ప్రసన్నుడై అతనికిక శనిగ్రహము తొలగి బుధుడు ప్రవేశించినాడనియు, ఇక ముందు శుభదినములు సంప్రాప్తించుననియు పలికి అంతర్థాన మాయెను.

ఇంతలో పెట్టె కొట్టుకొనివచ్చి పురూరవుని చెంత ఆగినది. పురూరవుని కరస్పర్శచే ఆ పెట్టె మూతవిడెను. అందుండి జయప్రద లేచివచ్చి భర్తను పోల్చుకొని అమితానంద మొందినది. తరువాత సిద్ధాంతియు రాకుమారులును రాణీఇందిరయు పురూరవ జయప్రదలను సంధించిరి. సరస్వతీ ప్రసాదమున పురూరవుడు కాలుసేతులబడసి సుఖంబున రాజ్యము పాలించుకొనుచుండెను.

This book belongs to, S. Lakhamma

సంపూర్ణము

This book Belongs To Purushottapur Ichapur. Vizag Dis

S. Lakhamana. Sahu

Ichhapur Ranga